ప్రజాశక్తి
శుక్రవారం 2 డిసెంబర్ 2022
5
అల్లూరి సీతారామరాజు

'మీ కోసం మీ పోలీస్'పై అవగాహన

ప్రజాశక్తి- అరకులోయ: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ కార్యాలయంలో అరకులోయ పోలీసులు గురువారం మీకోసం మీ పోలీస్ అనే కార్యక్రమమును నిర్వహించి అక్కడి గిరిజనులు, యువతకు అవగాహన కల్పించారు. సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అరకులోయ సీఐ జీడి బాబు ఈ కార్యక్రమం నిర్వహించి ఆన్లైన్ మోసాలు, గంజాయి అక్రమ రవాణా, దొంగతనాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఆదివారం వారపు సంత రోజున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, యువత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ

కొత్త భల్లుగుడ హాస్టల్‌లో విషాదం

▸▸ వార్డెన్ దంపతుల అనుమానాస్పందగా మృతి ▸▸ కన్నీరు మున్నీరైన కుటుంబీకులు ▸▸ ఎమ్మెల్యే ఫాల్గుణ, పలు పార్టీల నేతల సంతాపం

ప్రజాశక్తి- అరకులోయ /అరకు రూరల్ : అనుక్షణం కళ్ళముందే తిరుగుతూ ఉండే వార్డెన్ దంపతులు అనుమానాస్పదంగా మృతి చెందడం పై కొత్త భల్లుగుడ హాస్టల్ శోకసద్రమైంది. అటు విద్యార్థుల్లో, ఇటు బంధువుల అర్థనాధాలతో నిండి పోయింది. ఎటు చూసినా గుండె పగిలేలా విలపించారు. బంధువులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. పాఠశాల ప్రాంగణం అంతా జన సందోహంతో నిండిపోయింది.. కొత్త భల్లుగుడ హాస్టల్‌లో వార్డెన్ దంపతులు అనుమానాస్పదంగా మృతి చెందారన్న విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హుటాహుటిన హాస్టల్‌ను సందర్శించి మృతదేహాలను చూసి చలించి పోయారు.ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి ఎవరైనా బాధ్యులు ఉంటే కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వపరంగా రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ అందే విధంగా చూస్తానని తెలిపారు. బాధిత పిల్లల్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఏపి గిరిజన సంఘం నాయకుడు పొద్దు బాల దేవ్, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, కొత్తభల్లుగుడ సర్పంచ్ రాధిక, శెట్టి అప్పాలు, వైసీపీ నాయకులు శెట్టి అశోక్, దురియా ఆనంద్ కుమార్, షేక్ యాసిన్, సాంబయ్య తదితరులు హాస్టల్‌లో సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు.

అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు

అరకులోయ రూరల్: మండలంలోని కొత్త బల్లుగూడ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల హాస్టల్ డిప్యూటీ వార్డెన్ దంపతుల మృతిపై హెచ్‌ఎం ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆర్.సంతోష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్వాటర్స్‌లో నివాసం ఉంటున్న గదిని పరిశీలించారు.భార్యభర్తల మృతదేహాలను అరకులోయ ఏరియా ఆస్పత్రికి పోస్టమార్టం నిమిత్తం తరలించారు. ఫుడ్ పాయిజన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

ఘటనపై అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఫాల్గుణ

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఈనెల 2 నుంచి 8 వరకు జరిగే మావోయిస్టు పార్టీ వారోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జిల్లా కేంద్రం పాడేరు నుంచి పెదబయలు, ముంచంగి పుట్టు వెళ్లే రహదారిలో గుత్తులపుట్టు, గబ్బంగి వద్ద పోలీసులు విస్తతంగా వాహనాలు తనిఖీ చేశారు. మారుమూల ప్రాంతాల వైపు నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితులను ప్రశ్నించారు.

తనిఖీలు చేస్తున్న పోలీసులు

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో పోలీస్ శాఖ అతిమార ప్రాంతాలలో డాగ్ స్క్వేడ్స్‌తో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై కే.రవీంద్ర తెలిపారు. జర్రెల, డేగలాపుట్, నేతాజీ స్కూల్ పరిసర ప్రాంతంలో తనిఖీలు నిర్వహించమన్నారు. మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాలను భగ్నం చేసే దిశగా పోలీసు బలగాలు దట్టమైన అటవీ ప్రాంతంలో జల్లెడ పడుతున్నారు.



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

వరద పంట నష్టపరహారం తక్షణమే చెల్లించాలి

-ఇళ్ల పునర్నిర్మాణంలో ఫారెస్ట్ అధికారుల వేధింపులు సరికాదు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి-విఆర్.పురం

గోదావరి వరదల్లో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. రేఖపల్లి సిపిఎం కార్యాలయంలో కుంజా సీతారామయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల వలన నాలుగు మండలాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరదల్లో తీవ్రంగా నష్టపోయిన రైతులకు సహాయం అందించడంలో విఫలమైన ప్రభుత్వం, పంట నష్టాన్ని కూడా తగ్గించి చూపడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 42.5 ఎకరాల్లో మాత్రమే పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. గోదావరి వరదలకు సర్వం కోల్పోయి కొండలు గుట్టలలో నెలలు తరబడి తలదాచుకున్న ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం వేచి చూశారని, ముఖ్యమంత్రి జగన్ చింతూరు పర్యటనలో రూ.10వేల ఆర్థిక సహాయం చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు. నాలుగు నెలలైనా ఆ హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అందించిన వరి సబ్సిడీ విత్తనాలు వలన నేటికీ గింజలు రావడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ఇంత నష్టం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పడిపోయిన ఇళ్లను తిరిగి నిర్మించుకోడానికి కలప తెచ్చేకోవడాన్ని అటవీ అధికారులు అడ్డుకోవడం సరికాదని, ఫారెస్ట్ అధికారుల నిర్బంధాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు ఐవి, పూనెం సత్యనారాయణ, మేకల నాగేశ్వరరావు, సీసం సురేష్, నాయకులు పాయం సీతారామయ్య, సోయం చినబాబు, పల్లపు వెంకట్, పులుసు బాలకృష్ణ, పులి సంతోష్ పాల్గొన్నారు.

రీ సర్వే పనులను పరిశీలిస్తున్న పిఒ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -హుకుంపేట:

పోరాటం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కొండమ్మ, తామర్భ అప్పలకొండ తెలిపారు. సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష, కార్యదర్శిగా వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి కొండమ్మ, తామర్భ అప్పలకొండ పడాలి విలేకర్లతో మాట్లాడుతూ, కార్మికుల ఐక్యత కోసం పోరాటానికి కృషి చేస్తామని వారు అన్నారు. కార్మికుల చట్టాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను కార్మికులు ఐక్యత కలిగి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ సభ్యులుగా విజేత, సన్యాసమ్మ, రాధ, బుజ్జిబాబు, రామన్న, శాంతి, పుష్ప, నీలవేణి, దినేష్, మనీష్, శ్రీను, మోహన్, మల్లన్న, చిలకమ్మ, విజయలక్ష్మి, మత్స్య కొండమ్మ, సీదరి చంద్రబాబు, కొండబాబు, వెంకట రమణ, నవీన్‌లు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-హుకుంపేట: చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాడేరు సిఐ సుధాకర్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు.

హాజరైన విద్యార్థులు

కాఫీ, మిరియాలకు గిట్టుబాటు ధర కల్పించాలి

సిఎఫ్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు చినబాబు

ప్రజాశక్తి-అరకులోయ: గిరిజన కాఫీ, మిరియాల రైతులు దళారుల చేతిలో తూకాల విషయంలో మోస పోకుండా గిట్టుబాటు ధర అధికారికంగా ప్రకటించాలని కాఫీ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆల్ ఇండియా (సిఎఫ్ఎఫ్ఐ) ఉపాధ్యక్షులు గెమ్మెలి చిన్నబాబు డిమాండ్ చేశారు. ఐటీడీఏ పిఒ, సంబంధిత అధికారులు కాఫీ, మిరియాలకు గిట్టుబాటు ధర అందించే విషయంలో విఫల్యం చెందారని తెలిపారు. గురువారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాంది, టేనేజర్ వంటి ప్రైవేట్ సంస్థలు ఇప్పటికే రైతుల దగ్గర నుండి కాఫీ సేకరిస్తున్నాయని, గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన ధరకు కొనుగోలు చేస్తామని అధికారుల ప్రకటనలు పత్రికలకే పరిమితం అవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం, ఐ.టి.డి.ఏ అధికారులు, కాఫీ బోర్డు స్పష్టమైన ధర ప్రకటించకుండా కాలయాపన చేయడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాఫీ బోర్డు మెంబర్లుగా ఉన్న సభ్యులు దళారులకు, ప్రైవేటు వ్యక్తులకు లొంగి పోకుండా రైతులకు ఖచ్చితమైన గిట్టుబాటు రేటుతో కాఫీ, మిరియాలు కొనుగోలు చేసే విధంగా అధికారికంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనేక రాష్ట్రాల్లో కేజీ కాఫీ రూ.500 పైబడి కొనుగోలు చేస్తూ ఉంటే ఆర్గానిక్ ఏజెన్సీ కాఫీని తక్కువ ధరతో కొనడం సరికాదన్నారు. గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతులు వేచి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రచారానికి పరిమితం కాకుండా కాఫీ పంట నిలువ చేయడానికి గిడ్డంగులు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కాఫీ, మిరియాల కొనుగోలుపై స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఏజెన్సీ 11 మండలాల్లో పండుతున్న కాఫీని కిలో రూ.500, మిరియాలు కేజీ రూ.1000లకు కొనుగోలు చేయాలని, కాఫీ రైతులకు వడ్డీ లేని రుణం, ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. రైతులకు బేబీ పల్పర్లు, నిచ్చెనలు కాఫీరైతులకు అందించాలని చినబాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న, కాఫీ రైతు సంఘం నాయకులు తామల జోషి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చినబాబు

మన బడి నాడు నేడు పనులు వేగవంతం చేయండి

ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: రివాల్వింగ్ ఫండ్ త్వరగా ఖర్చుచేసి మన బడి నాడు నేడు పనులు వేగవంత చేయాలని ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ పేర్కొన్నారు. 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఒలు, ఎటిడబ్ల్యూఒలు, ఎంఇఒలు, సిడిపిఒలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, గహనిర్మాణ శాఖ అధికారులు, ఉపాధిహామీ అధికారులతో గురువారం సాయంత్రం ఐటిడిఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో జరుగుతున్న మన బడి నాడు నేడు, ఉపాధిహామీ పనులు, గృహ నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛ సంకల్పం పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీ భవనాలకు, జూనియర్ కళాశాలలు, పాఠశాలలు ఆధునీకరణకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు త్వరితగతిన ఖర్చు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా నిర్మాణ సామగ్రి తరలించడానికి రహదారులు అనుకూలంగా లేకపోతే మెటీరియల్ తరలించడానికి అనువుగా రహదారులు సిద్ధం చేయాలని వాటికి అవసరమైన నిధులు ఐటిడిఎ నుండి మంజూరు చేస్తామన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధిపనులు కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాలను నిర్దిష్టమైన గడువు లోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిడిపిఒ, ఎంఇఒలు, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పనుల్లో పురోగతి సాధించాలన్నారు. పాడేరు జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు లబ్దిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందించి గహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ముంచింగిపుట్టు, జి.మాడుగుల మండలాల్లో అంగన్వాడీ భవన నిర్మాణాలు జాప్యం అవుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో టిడబ్ల్యూ డిడి ఐ.కొండలరావు, డిఇఒ పి.రమేష్ టిడబ్ల్యూ ఇఇ రాజు, ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ లీలాకష్ణ, పిఆర్ ఇఇ కొండయ్యపడాల్, ఆర్ అండ్ బి ఇఇ బాల సుందరబాబు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, డిఇ బాబు, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు, ఎటిడబ్ల్యూఒ ఎల్.రజని, ఎంఇఒ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలో వనబసింగి పంచాయతీ గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీ గ్రామాలలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో తొలగించేందుకు ఆరు గ్రామాలలో తాగునీటి పథకాలను చేపడు తున్నామన్నారు. పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధుల నుండి పంచాయతీ పరిధిలో గ్రామాలకు వీధి దీపాలు, డ్రైనేజీల శుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలకు నిధులను వెచ్చిస్తున్నామని తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు పని దినాలు పెంచాలని తీర్మానించారు. పంచాయతీలో సమస్యలపై గిరిజనులు ధ్వజమెత్తారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా సర్పంచ్ స్పందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ కే కాసులమ్మ, పంచాయతీ సెక్రెటరీ సింహాచలం, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పెదబయలు: పంచాయతీరాజ్ మిని స్టీరియల్ ఉదోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమనారాజు గురువారం విలేకరులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలకు సంబం ధించి పంచాయతీ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నుకుమన్నారు. అధ్యక్షులుగా లోండడి పూర్ణయ్య, ఉపాధ్యక్షులుగా జివిఎస్ఎన్ పడాల్, కార్యదర్శిగా కె రామారావు, సంయుక్త కార్యదర్శిగా పి.మురళికృష్ణ, కోశాధికారిగా కె.డేవిడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సత్యనారాయణ, విజయ్ కుమార్ తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ ఆధ్వర్యాన గురువారం భవన నిర్మాణ కార్మికులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తొలిత రాజవొమ్మంగిలో భారీ ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రాంబాబు, పి.శ్రీను, నాగు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సెస్ రూపంలో వసూలు చేసిన సంక్షేమ బోర్డు నిధిని రాష్ట్రం ప్రభుత్వం సుమారు రూ.1280 కోట్లు దారి మళ్లించి కార్మికులు పొట్ట కొట్టిందని విమర్శించారు. దీంతో కార్మికులకు రావలసిన క్లైములు, ఇతర బెనిఫిట్స్ ఏవీ కూడా అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమచేయాలని డిమాండ్ చేశారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు శ్రీను, అప్పారావు, నూకరాజు, వీరబాబు, చిట్టిబాబు, ఈశ్వరరావు, సత్తిబాబు, యోహాన్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు నిధులు తిరిగి చెల్లించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో రామరాజు

మహాసభలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - అడ్డతీగల

భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన సంక్షేమ బోర్డు నిధులు వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి రామరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తాపీ మేస్త్రుల సమావేశ మందిరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మొదటి మహాసభ ఆ సంఘం గౌరవ అధ్యక్షులు సీహెచ్ శ్యామ్యాల్ అధ్యక్షతన జరిగింది. తొలిత భవన నిర్మాణ కార్మికులు అడ్డతీగల గ్రామంలో ర్యాలీ, ధర్నా చేశారు. అనంతరం జరిగిన మహాసభలో పి.రామరాజు, సిఐటియు జిల్లా నాయకులు బి.నిర్మల, జి.రమేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన రూ.435 కోట్ల నిధులు ఇతర సంక్షేమ పథకాలకు వాడుకుందని తెలిపారు. ఆ నిధులన్నీ జమ చేస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయకపోగా రూ.1280 కోట్లు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్ళించారని తెలిపారు. జీవో నెంబర్ 1214 తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మికుల క్రైములు దరఖాస్తులు తీసుకోకుండా ఆపేశారన్నారు. పెండింగ్లో ఉన్న గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, బిల్డింగ్ మెటీరియల్ రేట్లను నియంత్రించాలని, పిల్లల పెళ్ళికానుక లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కమిటీ ఎన్నిక

అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సిహెచ్.శామ్యూల్, అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్.కొండబాబు, జి.సురేష్, ఉపాధ్యక్షులుగా జి.సత్యనారాయణ, సిహెచ్.బాల్‌రెడ్డి, జి.కన్నబాబు, సహాయ కార్యదర్శులుగా చాగంటి ఆదినారాయణ, డి.శ్రీను, కె.కాసులమ్మ, ఎల్.వెంకటచలం ఎన్నికయ్యారు.

కొండబాబు, సురేష్

విద్యార్థులకు మెనూ కచ్చితంగా అమలు చేయాలి

ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే

ప్రజాశక్తి - రంపచోడవరం

ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రంపచోడవరం మండలం బూసిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను, రంప శివాలయ సమీపంలోని టూరిజం ప్రాంతాన్ని వాటర్ ఫాల్స్‌ను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ముందుగా భూసిగూడెంలో బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి ప్రతిరోజు ఏయే ఆహార పదార్థాలు పెడుతున్నారో, విద్యాబోధన ఏ విధంగా సాగుతుందో ఆరా తీశారు. ఆశ్రమ పాఠశాల నాడు నేడు పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌కు సంబంధించిన నిత్యవసర వస్తువుల బిల్లులు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి సమర్పించాలని ఆదేశించారు. అనంతరం రంప శివాలయం సమీపంలోని పర్యటక కేంద్రానికి వచ్చే టూరిస్ట్‌లకు ఏయే సౌకర్యాలు ఏర్పాటు చేసింది తదితర అంశాలపై ప్రాజెక్ట్ అధికారి ఆరా తీసి పరిశీలించారు.

భూ రీ సర్వే పరిశీలన

ఏజెన్సీలోని ప్రభుత్వ భూములకు ప్రైవేట్ భూములకు రిస్వర్వైజ్ చేసి హక్కు పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని జాగరంపల్లి గ్రామంలో భూహక్కు భూరక్ష ప్రోగ్రాం కింద భూముల రీ సర్వే పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వే చేయు సమయంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులను పెద్దలను తదితరులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు పొదిలి వెంకటేశ్వరరావు, వీఆర్వో జి.గుణ భూషణం పాల్గొన్నారు.

తిరిగి విధుల్లో చేరిన తహశీల్దారు సాయికృష్ణ

ప్రజాశక్తి-చింతూరు : సబ్ కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసినందుకు వారం రోజులపాటు సస్పెండ్ గురైన చింతూరు తహశీల్దారు సాయి కృష్ణ గురువారం తిరిగి విధుల్లో చేరారు. సబ్ కలెక్టర్ ఆదేశానుసారం నాగుల్ మీరా అనబడే ఉద్యోగిని కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేయాలని ఆదేశించిన కానీ సరెండర్ చేయకపోవడంతో సబ్ కలెక్టర్ తాసిల్దారుపై వేటు వేయడం జరిగింది.

5న మండల పరిషత్తు సమావేశం

ప్రజాశక్తి-కొయ్యూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 5న నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఎంపిడిఒ మేరీరోజ్ తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎంపిపి బడుగు రమేష్ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై తీసుకున్న చర్యలను వివరించాలని సూచించారు.

అక్రమ అరెస్టులపై యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా చేసేందుకు ఉపాధ్యాయులు దరఖాస్తు చేయగా, ప్రభుత్వం తొలిత అనుమతి ఇచ్చి తరువాత అక్రమంగా అరెస్టు చేయడంపై యుటిఎఫ్ ఆధ్వర్యాన గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎటుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా, మండల నాయకులు ఎస్.రాజబాబు, ఎం.మనోహర్, ఎం.రమేష్ బాబు, డి.పైడిమల్లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల నుంచి మినహాస్తున్న సేవింగ్స్ నుంచి ఉద్యోగుల అవసరాల కోసం లోన్లు పెట్టుకుంటే సకాలంలో చెల్లించాలని కోరగా, ప్రభుత్వం స్పందించలేదన్నారు. కనీసం ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలకు ఆహ్వానించకపోగా నిన్నటి నవంబర్ 30న విజయవాడ రాష్ట్ర ధర్నాకు ఉపాధ్యాయులను రాకుండా అడ్డుకుంటున్న తీరు ఎలాంటి ప్రజాస్వామ్యమో ప్రభుత్వం చెప్పాలన్నారు. మా సొమ్ము మాకు తిరిగి ఇవ్వటానికి ఇంత తాత్సారం ఎందుకో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి అక్రమంగా బైండోవర్ చేయటం, కాపలాలు పెట్టడం, పాఠశాలల కెళ్ళి నోటీసు ఇవ్వటం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలను చెల్లించాలని, ఉపాధ్యాయులపై పెడుతున్న బైండోవర్ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పరిశిక సుబ్బారావు, బి వెంకటలక్ష్మి, పి రమణ, పి సత్యనారాయణ, ఎం ఉదయ్, గుమ్మడి సూర్యనారాయణ, నానాజీ, లింగటి కొండబాబు, కాయితి లక్ష్మణరావు, గడుతూరి త్రినాథ్, బేబమ్మ, సింగిరెడ్డి సత్యనారాయణ, పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- పాడేరు: జిల్లా కేంద్రంలో ఈనెల 20, 21 తేదీలలో జరిగే సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోనంగి చిన్నయ్య పడాల్, వి.ఉమామహేశ్వరరావు కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందరరావు, ఉపాధ్యక్షులు పి.బాలదేవ్, ఎస్‌బి పోతురాజు, మంగమ్మ తో కలిసి గురువారం పాడేరులో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు పాడేరు జిల్లా వ్యాప్తంగా జరిగాయని, భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమించడానికి ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. కరోనా మహమ్మారితో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా కార్మికులను నడిరోడ్డుపై వదిలేశాయని తెలిపారు. కరోనా సమయంలో సిఐటియు కార్మిక వర్గానికి అండగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసిందని తెలిపారు. ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లు, ఆశ, అంగన్వాడీ, మిడ్ డే మీల్స్, ఐకెపి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున సిఐటియు ఉద్యమించిందని తెలిపారు. కాఫీ కార్మికులు, హమాలీ లో పని చేస్తున్న ముఠా కళాసీలు, పంచాయతీ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు సిఐటియు నిర్వహించిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల్ని కాలరాసే విధంగా చట్టాలు తీసుకొస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా 20న పెద్ద ఎత్తున ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, దీన్ని జయప్రదం చేయాలని కోరారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచు

తాగునీటి బోరుకు శంకుస్థాపన

ప్రజాశక్తి- పెదబయలు రూరల్ : పర్రేడ పంచాయతీ రూడగోమంగి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకుఉ సర్పంచ్ చెండా రవిశంకర్ బోరుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు మంచి నీరు సరఫరా చేయాలనే లక్ష్యంగా మంచి నీటి బోరుకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులను నిర్మించాలి: సిపిఎం

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండలంలో వనుగుమ్మ పంచాయతీకి చెందిన కిరంబో, డోమినిపుట్టు గ్రామాలలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు భీమన్న పర్యటించారు. ఈ గ్రామాలలో రహదారి లేక గిరిజనులు కాలినడకన వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.పంచాయతీ కేంద్రం నుండి సుమారు రెండున్నర కిలోమీటర్లు చేరుకొని మండల కేంద్రంలో అవసరాల నిమిత్తం ప్రైవేటు వాహనాల పై ప్రయాణాలు కొనసాగిస్తున్నారన్నారు. అనారోగ్యాలకు గురైన రోగులకు అత్యవసర వైద్య సేవలకు డోలి మోత లోనే తరలిస్తున్నారన్నారు. గర్భిణీలు, బాలింతలకు వైద్య సేవలు అందక గతంలో అనేకమంది మరణించారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని కిరంబో, డోమినిపుట్టు గ్రామాలలో రహదారులను తక్షణమే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

గిరి విజ్ఞాన సంబరాలను విజయవంతం చేయండి
ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఆశ్రమ పాఠశాలల్లో బయట వ్యక్తులు ప్రవేశం నిషేదించారని, టిడబ్ల్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సర్క్యులర్ ను ఆసరాగా చేసుకుని ఆశ్రమాల నిర్వహణలో లోపాలుంటే ఉపేక్షించనని ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ హెచ్చరించారు. జువైనల్ జస్టిస్ ఆదేశాల మేరకు టిడబ్ల్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే జారీ చేసిన ఉత్తర్వులను పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేసారు. 11 మండలాల ఎటిడబ్ల్యూఒలు, ఎంఇఒలు, హెచ్‌ఎంలతో గురువారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడాలని చెప్పారు. అన్ని రంగాల్లో గిరిజన విద్యార్థులు వెనుకబడి పోతున్నారని అసంతృప్తి వ్యక్తం చేసారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మన బడి నాడు నేడులో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ కార్యాక్రమాల్లో మినహా వేరే ఇతర సాంస్కతిక కార్యక్రమాల్లో ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటే హెచ్‌ఎంలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు ప్రత్యేకంగా ఒక రోజు నిర్దిష్టమైన సమయంలో మాత్రమే అనుమతించాలని చెప్పారు. అనుమతి సమయం బోర్డులు గేటు వద్ద ఏర్పాటు చేయాలని చెప్పారు. వసతి గృహాలలో విధిగా మూమెంట్ రిజిష్టరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటిడిఎలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని ఐటిడిఎ నుండే ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షిస్తామ న్నారు. ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తల నియామకంపై ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. వసతి గృహాలకు మందుల కిట్లు పంపిణీ చేసామని, వాటి నిర్వహణ బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించి అవసరమైనప్పుడు విద్యార్థులకు మందులు అందించాలన్నారు. గతేడాది నిర్వహించిన విధంగా ఈ సంవత్సరం గిరి విజ్ఞాన సంబరాలు విజయవంతం చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ స్థాయి, మండల స్థాయి, ఐటిడిఎ స్థాయిలో గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించాలని వాటి నిర్వహణకు నిధులు విడుదల చేస్తామన్నారు. నూరు శాతం ఫేషియల్ అటెండెన్స్ వేయాలన్నారు. డైట్ బిల్లులు సకాలంలో ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రతీ విద్యార్థికి జెవికె కిట్లు పంపిణీ చేయాలని

సమావేశంలో మాట్లాడుతున్న పిఒ

ఇంకా అవసరమైన చోట వెంటనే ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఉపాధ్యాయులు రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాల సభ్యులుగా చేరాలని కోరారు. జనవరి 1 వతేదీ నుండి 10 వతరగతి విద్యార్థులకు వందరోజులు ప్రత్యేక శిక్షణ, పఠనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అనంతరం పాఠశాలలకు మందుల కిట్లు, మన ఆరోగ్యం మన చేతుల్లోనే కరదీపికను పంపిణీ చేసారు. సమావేశానికి హాజరు కాలేదని డుంబ్రిగుడ ఎంఇఒ త్రినాద్‌కు సోకాజ్ నోటీసు జారీ చేసారు. ఈ సమావేశంలో డిఇఒ పి.రమేష్, టిడబ్ల్యూ డిడి ఐ.కొండలరావు, 11 మండలాల ఎటిడబ్ల్యూఒలు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిఎ పిఒకు సన్మానం

ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణను టిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎంలు సత్కరించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణను ఇటీవల గవర్నర్ బిశ్వభూషణ్ హరి చందన్ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూ హెచ్‌ఎంలు గురువారం ఐటిడిఎ సమావేశ మందిరంలో పిఒ రోణంకి గోపాలక్రిష్ణను సత్కరించి అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులుగా పిఒ అందిస్తున్న సేవలకు హెచ్‌ఎంలు పిఒకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ డా.పి.రమేష్, టిడబ్ల్యూ డిడి ఐ.కొండలరావు, హెచ్‌ఎంలు రీమలి జాన్, పూర్ణచందరరావు, నాగేశ్వరరావు, బాలరాజు, గంగాభవాని, సింహాచలం, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం : జెడ్‌పిటిసి గంగరాజు

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న జెడ్పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి:కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని సిపిఎం జెడ్పిటిసి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి..గంగరాజు విమర్శించారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి కిల్లో. మొస్య అధ్యక్షతన మండల విద్యుత్ శాఖ నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గంగరాజు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు, కనీస కూలి రేట్లు పెంచాలన్నారు. బిఎస్‌ఎన్‌ఎల్, రైల్వే, స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలను అంబానీ, ఆదానిలకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతుందన్నారు. కార్మికులకు కనీస భద్రత లేకుండా పోయిందన్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు, కూలి రేట్లు చెల్లించవలసి ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు.ఈనెల 20, 21 తేదీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరిగే సిఐటియు మహాసభలకు కార్మికులు హాజరై విజయవంతం ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కిల్లో. మొస్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

సిఐటియు నూతన మండల కమిటీ ఎన్నిక

గిరిజన సంఘం కార్యాలయం వద్ద సిఐటియు నూతన కమిటీ 'మండల విద్యుత్ శాఖ) ఎన్నిక జరిగింది సిఐటియు మండల కార్యదర్శి కిల్లో. మొస్య అధ్యక్షతన గురువారం జరిగిన కమిటీ ఎన్నికల్లో 16 మంది ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా సమర్ది. అప్పలస్వామి, కార్యదర్శిగా డి.హరీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా కిల్లో. గోపి, డి.భాస్కరరావు, ఎస్.సత్యనారాయణ, డి.సతీష్, కె నూకరాజు, సహాయ కార్యదర్శులుగా ఎస్.ధర్మ, జె.లచ్చు కె.దాసు, జి.రవి, బి.అప్పలరాజు, కోశాధికారులుగా టి.నిరంజన్, ఎం.దొర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ నాగులు, జె.సుబ్బారావు పాల్గొన్నారు.

గిరిజనులకు తప్పని డోలీ మోతలు

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలోని మారుమూల గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేక రోగులకు డోలి కష్టాలు తప్పడం లేదు. పినకోట పంచాయతీ పరిధి బూరిగ, చిన్నకోనెల ప్రజల గిరిజన రోగులకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయి. బూరిగ గ్రామానికి చెందిన భూర్ర. మల్లమ్మ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు డోలి సహాయంతో విజయనగరం జిల్లా మెంటాడ సారవకోట మెయిన్ రోడ్డులో తీసుకెళ్లి, అక్కడ నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు.

గృహాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అనంతగిరి:మండలంలోని కొత్తూరు పంచాయతీ సర్పంచ్ సార. సీతయ్య గృహల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేద గిరిజన లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలను మంజూరు చేసిందని తెలిపారు. కొత్తూరు పంచాయతీ పరిధి గ్రామాలకు నలభై నాలుగు గృహాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ నవీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాకు సిపిఎం లేఖ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ నమోదులో జరిగిన అక్రమాలు, అనర్హుల నమోదుపై వెరిఫికేషన్ చేసి తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరావతిలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్‌మీనాకు లేఖ రాశారు. లేఖలో పేర్కొన్న వివరాలిలావున్నాయి....

మొదట దశలో నమోదైన ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, అందులో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తెలిపారు. అనర్హులను వైసిపి నమోదు చేయిందని వివరించారు. ఈ ఓటర్ల నమోదులో జరిగిన అక్రమాలపై విచారణకు, వెరిఫికేషన్‌కు ప్రత్యేక ఐఎఎస్ అధికారిని నియమించి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం జిల్లాలో ఓటర్ నమోదు చివరి రోజైన నవంబర్ 7వ తేదీ ఒక్కరోజులోనే 87 వేల ఓట్లు నమోదు అయ్యాయని తెలిపారు. వీటిపై ప్రత్యేక విచారణ జరిపించాలని కోరారు. మొత్తం 2 లక్షల 43 వేలా 903 ఓటర్లు అర్హులుగా ప్రకటించారని పేర్కొన్నారు. అర్హులై వేల సంఖ్యలో ఉన్న ఓటర్లను నమోదు చేయలేదని తెలిపారు. అన్ని అర్హతలు ఉండి గెజిటెడ్ సంతకంతో ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిని, ఎటువంటి పరిశీలన చేయకుండానే తొలగించారని వివరించారు. డిజిగ్నేటెడ్ ఆఫీసర్ దరఖాస్తు పరిశీలించి ఎకనాలెడ్జిమెంట్ ఇచ్చినా నమోదు చేయలేదని పేర్కొన్నారు. విశాఖ జిల్లాలో సుమారు 4 వేలమంది అర్హత ఉన్న పట్టభద్రుల దరఖాస్తులను దురుద్దేశంతోనే నమోదు చేయలేదని తెలిపారు. వెంటనే వాటిని ఎన్‌రోల్ చేసేలా ఆదేశించాలని కోరారు.

డిగ్రీ అర్హత లేని వారి పేర్లు వేల సంఖ్యలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్ సర్టిఫికెట్స్ కలిగిన వారిని ఓటర్లగా చేర్పించారని పేర్కొన్నారు. 2019 అక్టోబర్ 30 తర్వాత, 2020, 2021, 2022 సంవత్సరాలలో డిగ్రీ పాసైన వారిని కూడా ఓటర్ గా నమోదు చేశారని వివరించారు. ఒక వ్యక్తి రెండు నుంచి ఐదు సార్లు ఓటర్ జాబితాలో నమోదయ్యారని, ప్రతి బూత్‌లో ఇటువంటివి 50 నుంచి 80 వరకు ఉన్నాయని తెలిపారు. తిరస్కరించిన ఓటర్ జాబితాను వెంటనే ప్రకటించాలని, దీనివల్ల అభ్యంతరాలు చెప్పటానికి, తిరిగి నమోదు చేసుకోవడానికి సులభం అవుతుందని పేర్కొన్నారు.

ఓటర్ అప్లికేషన్లు డిగ్రీ సర్టిఫికెట్లతో పాటు, ఏ సంవత్సరంలో పాసయ్యారో వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో పెట్టాలని కోరారు. ఆన్‌లైన్‌లో నమోదైన ఎక్కువ దరఖాస్తులను వైసిపి నాయకుల ఒత్తిడితో బిఎల్‌ఒలు వెరిఫికేషన్ చేయలేదని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి ఇగ్నో వార్షిక పరీక్షలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) వార్షిక పరీక్షలు ఈ నెల 2వ తేదీ నుంచి జరిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 జిల్లాల్లో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4000 మంది విద్యార్థులు పరీక్షలు రాయటానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరీక్షకు హాజరయ్యేవారు హాల్‌టికెట్‌తో పాటు ఇగ్నో గుర్తింపు కార్డుతో రావాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్స్ వంటి సాంకేతిక ఉపకరణాలు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎంవిపి కాలనీలో ఉన్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని, పరీక్షా కేంద్రాలను ముందుగానే సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి పిఎల్‌జిఎ వారోత్సవాలు

అప్రమత్తమైన పోలీసులు... మన్యంలో ముమ్మరంగా కూంబింగ్

సీలేరులో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -సీలేరు

పిఎల్‌జిఎ వారోత్సవాలను డిసెంబర్ 2 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నామని, వాటిని విజయవంతం చేయాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లో పోలీసు బలగాల మొహరించి అణువణువునా గాలింపు చర్యలు చేపడుతున్నారు. అత్యంత సంస్యాత్మకమైన ప్రాంతాలతో పాటు మావోయిస్టు కంచుకోటగా ఉన్న ప్రదేశాల్లో గ్రేహౌండ్స్ బిఎస్‌ఎఫ్ బలగాలను మొహరించి అత్యాధులతో కూమింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. మావోయిస్టు నుంచి ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సరిహద్దులో బిఎస్‌ఎఫ్ పోలీస్ ఔట్ పోస్టులు వద్ద అదనపు బలగాలను మోహరించారు. స్థానిక ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యాన గురువారం ఉదయం నుంచి ఏపీ జెన్కో చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేశారు. వచ్చే పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానితుల్ని ప్రశ్నించి విడిచిపెట్టారు. సీలేరులోని ముఖ్యమైన కుడళ్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కల్వర్టులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీలేరు జల విద్యుత్ కేంద్రం, ఇంటెక్ డ్యాం, మెయిన్ డ్యామ్‌ల వద్ద పోలీసు బలగాలని ఏర్పాటు చేశారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామంలో సంచరిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ రామకృష్ణ సూచించారు.

నైట్ బస్ సర్వీసులు రద్దు

మావోయిస్టు వారోత్సవాలు ముగిసే వరకు విశాఖ నుంచి సీలేరు మీదుగా భద్రాచలం వెళ్లే మధురవాడ, విశాఖపట్నం ఆర్టీసీ డిపోలకు చెందిన నైట్ సర్వీస్ బస్సులు పోలీస్ అధికారులు ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. పగటిపూట తిరిగే బస్ సర్వీసులు నడుస్తాయని ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక రామకృష్ణ వెల్లడించారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

కొయ్యూరు : పిఎల్‌జిఎ వారోత్సవాల సందర్భంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. కొయ్యూరు సర్కిల్ పరిధిలోని బాలరేవుల నుంచి కొయ్యూరు వరకు గల రోడ్డులో కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్సై రాజారావు ఏపీఎస్పీ బలగాలతో తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీలు చేపట్టారు. ఎవరైనా అనుమానిత వ్యక్తుల గురించి సమాచారం అందితే వెంటనే పోలీస్ వారికి తెలియ చేయాలని వారు కోరారు.

కొయ్యూరులో కూంబింగ్‌కు వెళుతున్న పోలీసు బలగాలు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అలేఖ్య ఎంపిక

ప్రజాశక్తి-పద్మనాభం.: అండర్ -14 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని విజయానందపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 7వ తరగతి విదార్థిని రేవళ్ల అలేఖ్య ఎంపికైందని హెచ్‌ఎం పి.నిర్మల తెలిపారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, మేమర్తిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరచడం ద్వారా రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో అలేఖ్యను హెచ్‌ఎం, ఇతర ఉపాధ్యాయులు, పిఇటిలు డి.వరలక్ష్మి, ఆర్.శంకరరావు అభినందించారు.

సంక్షేమ బోర్డు నిర్వీర్యం దారుణం

ప్రజాశక్తి- ములగాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రద్దు నిర్ణయాన్ని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు కె. పెంటారావు డిమాండ్ చేశారు. గురువారం 59వ వార్డు నెహ్రూ నగర్ లేబర్ జంక్షన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్షేమ బోర్డులోని కార్మికుల సొమ్మును బీమా కంపెనీలకు రూ.830 కోట్లు, పవర్ ఫైనాన్సు కార్పొరేషన్‌కు రూ.450 కోట్లు మళ్లించి కార్మికుల సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం దుర్మార్గమన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను జగన్ ప్రభుత్వం విడనాడాలని, సంక్షేమ బోర్డు రద్దు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మల్కాపురం జోన్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు జె. రామనాయుడు, ఎల్.రాంబాబు అప్పారావు, రాము, రాజు, రామారావు చిన్నారావు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు

పాడేరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: హెచ్‌ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపకుండా మెలగాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ భాషా అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నర్సింగ్ స్టూడెంట్స్, నైస్ ఫౌండేషన్, రెడ్ క్రాస్, స్వచ్ఛంద సంస్థలు, డిగ్రీ కళాశాల విద్యార్థులతో పట్టణంలోని పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి నుంచి ఐటిడిఎ వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీని డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ జమాల్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఐటిడిఎ సమావేశ మందిరంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి 15 మంది రక్తదాతల నుండి రక్తం సేకరించారు. కళా జాత బృందంతో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కష్ణారావు, జిల్లా ఇమ్మైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రభావతి, మోనిటరింగ్ ఎవల్యూషన్ ఆఫీసర్ కష్ణ, పిఒడి డాక్టర్ భారతికుమారి దేవి, అరకు, పాడేరు ఐసిటిసి కేంద్రాల కౌన్సిలర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు:స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమ అధ్వర్యంలో గురువారం ఎయిడ్స్ డే దినోత్సవం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తూ ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జె.వెంకటరావు, ఎంపిహెచోఓ సిహెచ్ పార్వతమ్మ, పాల్గొన్నారు.

హుకుంపేట:ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక ఆసుపత్రి వైద్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు:మండలంలో కేంద్రంలో జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్, నేషనల్ సర్వీస్ స్కీమ్ పిఒ బి.రమేష్ మాట్లాడుతూ, ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు దామోదరం, రమణ, కోటి బాబు, లక్ష్మణ్ వేణుగోపాల్, నూకరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రంపచోడవరం : ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుండి వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా యువతి యువకులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం దేవీపట్నం సెంటర్‌లో ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సిహెచ్ శ్రీనివాసరావు, ఎడిఎంహెచ్ఒ డాక్టర్ అనూష, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన, డాక్టర్ రాధిక, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ పి.భాస్కర్, పీటర్, ఝాన్సీ, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ బి. కిషోర్, రత్న కుమార్ పాల్గొన్నారు.

చింతూరు : ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని చింతూరు ఐటిడిఎ పిఒ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఐటీడీఏ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా అంబేద్కర్, ఇందిరా, రాజీవ్ సెంటర్ల మీదుగా మన్యం వీరుల విగ్రహాల కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ స్వలింగ సంపర్కం, విచ్చలవిడి శృంగారం, రక్త మార్పిడి వంటి వాటి వల్ల ఎయిడ్స్ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు, గౌట్ జేసి, ఉదయ్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ పుల్లయ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం, జి.వెంకట్రావు, ఏం.శేఖర్, ఎస్.అప్పనమ్మ, జి. హారతి, వై. పద్మ పాల్గొన్నారు.

రంపచోడవరంలో..

విఆర్.పురం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ధనలక్ష్మి, రాయిగూడెం వైద్యాధికారి డాక్టర్ రోజా రమణి అధ్వర్యంలో గురువారం సిబ్బందితో పాటు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రేఖపల్లి జంక్షన్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ధనలక్ష్మి, అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు రేఖపల్లి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.

సీలేరు : జీకే.వీధి మండలం సీలేరులో జూనియర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల నుంచి స్థానిక మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ చేసి అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ శ్రీనివాసు, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరులో ...

సీలేరులో...

విఆర్.పురంలో...